ష్టిగా విచారించే స్థితికి దిగజారిపోయింది. ఇటువంటి విచారాలతోనే మనుషులు ుతన మవుతారు.

ఒకటో రెండో యుగాలు గడిచా యనిపించేటంత కాలం జరిగాక, "చినవెంక ట్నారాయణ" హైస్కూలులో చేరి చదువుతుండగా, ఒక ప్లీడరుగారు ప్లీడరు వేషంలో, నల్లకోటూ, తెల్ల తలపాగాతోసహా, చంకన కొన్ని కాగితాలు పెట్టుకుని పత్యక్షమయ్యాడు

చిన్న సభ జరిగింది సభలో నలుగురన్నలతో బాటు పార్వతినికూడా కూర్చో బన్నారు

ఆయన కాంతయ్య ప్లీడరుట. ముందు పార్వతికేసి చూస్తూనే మాట్లాడాడు

"అమ్మా, మీది గొప్పవంశం నేనా సంగతి జ్ఞాపకం చెయ్యనవసరంలేదు మీ ంశంలో ఏనాడూ స్త్రీలు పురుషులమీద వ్యాజ్యాలు వేసినది లేదు ఒక్కవిషయం ాటవరసకు మనవి చేస్తా మీ అత్తగారు కోర్టుకు వెళ్ళిఉంటే కోర్టువారు కళ్ళు ూసుకుని ఆస్తి బాధ్యతలన్నీ ఆమెకు అప్పగించి ఉందురు ఆమెకు అలాటి బల మైన కేసున్నది కాని ఆమె కోర్టుకు వెళ్ళలేదు అది అలాఉంచండి మీ భర్తగారు ప్పులుచేసినమాట నిజమే కాని ఆ వంశంలో ఎవరు అప్పులు చెయ్యలేదూ? ందరూ తమ రాబడికి మించి ఖర్చు చేసినవారే. మీ మామగారి ముత్తాతగారి ాయాంలో మీ ఆస్తి రెండింతలుండేది ఆయన అప్పులు అంతగా చెయ్యలేదుగాని ురువులకిందా, దేవుడి మాన్యాలకిందా, రోడ్డుకోసమూ చాలా భూమి వదిలేశారు. ుయన కొంత అప్పుకూడా చేసారు ఒకతరంవారు చేసిన అప్పును మరోతరం ారు తీరుస్తూ వచ్చారు మీ మామగారిని ఆయన తండ్రిగారు దత్తు చేసుకున్నారు ుయినా తండ్రిగారి అప్పులను ఆయన తీర్చారు ఆయనగారి అప్పులను మీ భర్తగారు ంద వేసుకున్నారు మీ భర్తగారు ఖర్చుచేసినందుకు మీకేమీ అభ్యంతరంలేదనీ, ుయనఆస్తి విక్రయించటమే మీకుఅభ్యంతరమనీవిన్నాను, మీరుకొంచెంఆలోచించిన ుయితే మీభర్తగారు తనకొడుక్కు ఆస్తినీ అప్పునూ వదలక, తామే అప్పులు ర్చటం చాలా తెలివైనదని అని గ్రహించిఉందురు. మీభర్తగారు ఈనాడుచేసిన ుప్పులను మీకుమారుడి హయాంలో తీర్చవలసివస్తే ఎకరం అమ్మేచోట ూడెకరాలు అమ్మవలసివచ్చేది అప్పుడేమయేది? తండ్రిచేసిన అప్పులను ంఅబ్బాయి ఎలా కాదనగలడు గనకా?

వెంకటేశ్వర్లు అడ్డొచ్చి ఏదో లీగల్ పాయింటు ఎత్తాడు. తండ్రిచేసిన అక్రమమైన ుప్పులను కొడుకు తీర్చనవసరంలేదు.

చాలాగొడవ చేసింది. ఈ వికారాలను జయించాలన్న పౌరుషంతో నారాయణ కారామసాలా అలవాటు చేసుకున్నాడు. వాణ్ణి ఆకర్షించినది కారారుచికాదు—వాసన.

ఉప్పుచెక్క దొరకదుగాని కారాకిల్లీ బెజవాడలోకూడా దొరుకుతుంది. ఇంటికి పొయ్యే దారిలోనే కారాకిల్లీ వేసి మరీ వెళ్ళాడు. అర్ధరాత్రి రావలిసినబండి తెల్లగా తెల్లవాగి బెజవాడ చేరింది. కారణం నెల్లిమర్ల వరదలు. జూట్‌ఫాక్టరీ మునిగి పోయిందని చెప్పుకున్నారు.

పార్వతి కొడుకును చూస్తూనే, "అయ్యయ్యో! చిక్కి సగమయాడు," అన్నది. నిజంగా తనకొడుకు చిక్కి సగమైనప్పుడామె వాణ్ణి చూడనే లేదు. ఇప్పుడు పూడుకుని మామూలు మనిషి అయ్యాడు. క్వినైన్ ఫలితంగా కాస్త బలిశాడేమో కూడానూ. కాని అట్లా అనిపించకపోతే మాతృహృదయమే కాదు.

"ఆ వాసనేమిట్రా?" అన్నది పార్వతి, కొడుకు ఒకటిరెండుసార్లు అవతలికి వెళ్ళి ఉమ్మటం చూసి.

"కారాకిల్లీలేమ్మా!" అన్నాడు నారాయణ.

'మంచివాళ్ళు' కారాకిల్లీ వేసుకోరని పార్వతి కేదో అనుమానం తగిలింది.

"అది చుట్టా బీడీ అంటిది కాదూ!" అన్నదామె.

"ఛీ, ఛీ! బెంగాల్లో ఆడవాళ్ళుకూడా వేస్తారు," అన్నాడు నారాయణ.

"నేను వేసుకోవచ్చా?"

"అలవాటు లేకపోతే తల తిరుగుతుంది."

"నీ కిప్పుడు తల తిరుగుతున్నదీ!"

"లేదు."

"ఇంకేం? అలవాటయిందన్నమాటా!"

పార్వతి గుండెలో రాయిపడింది. నారాయణలో తండ్రి లక్షణాలు ఒక్కొక్కటే బయట పడుతున్నాయి. మూడునెల్లపాటు తను దగ్గర లేకపోయేటప్పటికి ఇదేదో దిక్కుమాలిన అలవాటు చేసుకున్నాడు. ఇం కెన్ని దురభ్యాసాలు నేర్చుకున్నాడో?

"ఛీ, ఛీ! ఆ కిల్లీ మానేస్తావా? లేదా? ఈసారి వేసుకో చెబుతాను!" అన్నది పార్వతి.

"కారాకిల్లీలో ఏముందమ్మా? ఆడవాళ్ళుకూడా వేసుకుంటా రంటుంటేనూ!" అన్నాడు.



"ఏమిటి సుబ్రావ్! ఆరోగ్యం సరిగాలేదా ?"

"లేదు బ్రదర్ రాత్రి నిద్రేపోలేదు."

"ఏం ? ఎందుకని ?"

"సోమవారంనాటికి నాకు ఐదువందలు కావాలి."

"నేను నీ మిత్రుణ్ణికదా ! నాదగ్గరకు రాలేకపోయావా ?"

"ఓహో ! అలాగా ! అయితే డబ్బు నీవు సర్దగలవా ?"

"అబ్బే, నాదగ్గర డబ్బెక్కడిదీ ? మేలురకమైన నిద్రమాత్ర ఉన్నాయి."

---

రామక్రిష్ణకళ్ళు సీత ముఖంమీదే ఉండటం నారాయణ గమనించాడు. పాపం, సీతకు రామక్రిష్ణ ఎవరోకూడా తెలీదు.


వాళ్ళు ట్రాంమీద మౌంట్‌రోడ్డు చేరి, అక్కడ హోటల్లో కాఫీ తాగాక, రామకృష్ణ, మర్నాడు ఆదివారం–ఊరంతా తిరిగే ప్రోగ్రాం ఏర్పాటుచేసి, సెలవుపుచ్చుకున్నాడు. తరవాత నారాయణ సీతను ట్రిప్లికేను బస్సులోకి ఎక్కించి, "ఎట్లా ఉన్నాడే ఆ అబ్బాయి ?" అని అడిగాడు.

"ఎవరతనూ ? మన బంధువా ?" అని అడిగింది సీత.

"బంధువు కాబోయేవాడు. మీ నాన్న ఇతన్నే నీకు చూస్తున్నది."

సీత కంగారుపడింది. "ఆమాట చెప్పకూడదా, బావా ?" అన్నది.

"చెప్పకపోతే ఏమయిందీ ?" అన్నాడు నారాయణ.




"ఏవయ్యా! నా కాలింగ్ బెల్ బాగుచేయటానికి మనిషిని పంపుతానని పంపలేదేం ?"

"పంపించానండీ ! మీరు ఇంటిదగ్గర లేరటగా."

"నేను ఇంటిదగ్గరే వున్నానయ్యా రోజంతా !"

"ఏమోనండీ, మా మెకానిక్ కాలింగ్ బెల్ ఎంతనొక్కి–నా ఎవరూ పలకలేదని తిరిగొచ్చాడు."

---

"పాలుపట్టె గంట కాలేదత్తయ్యా! ఇంకా మూడుగంటలదాకా పాలు పట్టగూడదు," అంటుంది సావిత్రి.

"అట్లా అని పుస్తకంలో రాశారేమిటి ?" అని పార్వతి వెటకారంగా అడుగుతుంది.

సావిత్రి వెటకారం లక్ష్యపెట్టక, "అవునత్తయ్యా !" అంటుంది.

"అదేం చోద్యమమ్మా! మా కాలంలో మే మెరగం," అంటుంది పార్వతి.

ఇటువంటి విషయాలు సావిత్రి చెబితే నారాయణ దులిపేసుకున్నాడు గాని, తన తల్లి పిల్లకు ఎత్తు మరిగిస్తున్నదనీ, పిల్ల మొహంలో మొహం పెట్టి దీర్ఘసంభాషణలు చేస్తుందంటేనూ సహించలేకపోయాడు.

